# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
26 డిసెంబర్
2025




## రోడ్డు ప్రమాదంలో అనాధలైన చిన్నారులకు,
# పామేన గ్రామస్తుల చేయూత

**చేవెళ్ల మీర్జగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయి అనాధలైన చిన్నారులు**

**రూ.76500 ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్న పామెన గ్రామస్తులు**




**చేవెళ్ల డిసెంబర్ 25 (నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జగూడ గ్రామ సమీపంలో ఇటీవల ఆర్టీసీ బస్సు, టిప్పర్ లారీ ఢీ కొట్టిన ఘటన లో మండల పరిధిలోని హాజీపూర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు కోల్పోయి ఇద్దరు చిన్నారులు అనాథల య్యారు. అట్టి విషయంపై స్పందించిన చేవెళ్ల మండలం పామెన గ్రామస్థులు గ్రామస్థుల తరపున ప్రమాదంలో తల్లితండ్రులను కోల్పోయిన చిన్నారులకు రూ. 76,500, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి, మండల కార్యదర్శి, ఎర్ర గోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, అజ్జాపురం రాజేంద్రరెడ్డి, కృషా?రెడ్డి, ఆజ్బూర్, సర్పంచి, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల వెట్టి చాకిరీ చేయిస్తున్న వార్డెన్

**విద్యార్థుల కాస్మోటిక్ నిధులు సైతం పక్కదారి?**

**వార్డెన్ పై పలు ఆరోపణలు వెల్లువెత్తిన పట్టించుకోని ఉన్నతాధికారులు**



**ఆర్మూర్, డిసెంబర్ 25 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ వసతి గృహాలకు, విద్యాల యాలకు, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన తో పాటు, నాణ్యతతో కూడిన భోజనం సైతం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా నిధులు కేటాయిస్తూ, ఖర్చు చేస్తున్న సందర్భంలో వార్డెన్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వమిస్తు న్నటువంటి నిధులు వృధా కావడమే కాకుండా, విద్యార్థులు సైతం నానా ఇబ్బందులు పెడుతున్నారు. తల్లిదండ్రులు సుదూర ప్రాంతం నుండి తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారు జిల్లాలు దాటి సంక్షేమ వసతి గృహాలలో చేర్పిస్తే ఇలాంటి అధికారులు విద్యార్థులకు విద్యాబోధన చేయించకుండా, తమ సొంత ఇంటి వెట్టిచాకిరీకి హాస్టల్ చాకిరికి వినియోగించుకుంటున్నారు. అమ్మ నాన్న అన్నీ తానై విద్యార్థులను చూసుకోవాల్సిన ఆర్మూర్ ప్రభుత్వ బీసీ సమీకృత బాలురవసతి గృహ నిర్వహణ అధికారి విద్యార్థులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం, మనం వీడియోలో చూడవచ్చున్నారు. అసలే చలికాలం అందులోనూ ఎముకలను కొరికి వేసే ఇంతటి చలిలో వసతి గృహం లో నివసిస్తున్న విద్యార్థులను రెండంతస్తుల పైన అత్యంత ప్రమాదకరంగా బిల్డింగ్ పైన అంచున ఉన్నటువంటి నీళ్ల ట్యాంకుల లోకి పిల్లలను దింపించి చదువుకోవాల్సిన వారిచే ట్యాంకులను శుభ్రం చేపిస్తుండడం అతని యొక్క దుస్సాహసాన్ని తెలియజేస్తుంది. ఏమరపాటున అక్కడనుండి పిల్లలు జారినచో కింద పడితే బ్రతకడం అనేది అసాధ్యం. అది తెలిసి కూడా వారిచే ఇలాంటి ప్రమాదకరమైన పనులు చేపించడం అనేది అతని యొక్క నిర్లక్ష్య పూరితమైన విధి నిర్వహణను తెలియజేస్తుంది. ఈ సంఘటన ఆర్మూర్ బీసీ బాలుర ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో జరిగిన సంఘటన ఇక్కడ విధులు నిర్వహిస్తున్నటువంటి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మచ్చేందర్నైన గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆరోపణలు ఉన్నాయి. వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న మచ్చేందర్ సరిగ్గా విధులకు హాజరు కావడం లేదని , విధి నిర్వహణ సమయంలో బయట కనబడడం వలన ప్రజలు పలు మార్లు ఆరోపించారు. విద్యార్థులకు సంబంధించినటువంటి కాస్మోటిక్ చార్జెస్ ను ఇవ్వకుండా తన ఖాతాలో వేసుకున్నట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల పట్ల పరుష పదజాలంతో బెదిరిస్తూ,వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పలుమార్లు విద్యార్థి సంఘాలతో ఇట్టి విషయాలపట్ల,వాగ్వాదానికి దిగారని, విద్యార్థి సంఘాల పైన దుర్భాషలాడినటువంటి సంఘటనలు కూడా వార్తల్లోకి వచ్చాయి. గతంలో జిల్లా కేంద్రంలో వసతి గృహాలలో ఏసీబీ దాడులు కూడా జరిగినట్టు సమాచారం. బియ్యం తరలింపులో కూడా అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. వసతి గృహంలో సరైన సదుపాయాలు లైట్లు, బాత్రూంలు సరిగ్గా ఉంచకపోవడం అంటే అంశాలు కూడా తెరమీదకి వస్తున్నాయి. గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే అండదండలతో ఇలాంటి అక్రమాలు చేస్తున్నాడని ప్రజల్లో వినికిడి. జిల్లాలో ఇలాంటి వార్డెన్ల పనితీరుపై గత సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ ఉదయ్ భాస్కర్ కూడా తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. ఇంత జరుగుతున్న వార్డెన్ పై కనీసం జిల్లా ఉన్నతాధికారులు తనిఖీలు చేయకపోవడం, ఆయన పనితీరును పరిశీలించకపోవడం, విద్యార్థుల పట్ల రాక్షసంగా వ్యవహరిస్తున్న, గౌతమ్ విద్యార్థుల కోసం చెల్లిస్తున్న కాస్మోటిక్ చార్జీలు సైతం మింగేస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష వైఖరి పట్ల ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారిక యంత్రాంగం చర్యలు చేపట్టి వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## వాజ్‌పేయి జయంతి సందరరేగా శ్రీ రామ్
# ప్రదీప్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్



**కాప్రా, డిసెంబర్25 (నినాదం) :** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందరరేగా, ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్, నెహ్రూ నగర్ ప్రధాన రహదారి వద్ద మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ వారి ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరై హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో 500 మందికి పైగా ప్రజలకు కంటి వైద్య పరీక్షలు, దంత వైద్య సేవలు, బీపీ షుగర్ పరీక్షలు, చర్మ వైద్య సేవలు, సాధారణ వైద్య పరీక్షలు మరియు అవసరమైన మందులు ఉచితంగా అంద జేయబడ్డాయి. ఈ సందరరేగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, సమాజ ఆరోగ్యం మెరుగు పడాలంటే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డివిజన్ అధ్యక్షులు శ్రీ రామ్ ప్రదీప్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు బ్రహ్మ చారీ,ముత్యం వెంకన్న గౌడ్, దూర్గీయ, రాంచేందర్, నర్సింహా, గోపాల్ చారీ, మహేష్, మురళి చారీ, తిమ్మారెడ్డి, దేవేందర్, సూర్య ప్రకాష్, నర్సింగ్, లక్ష్మణ్, ప్రవీణ్, శశికల, బాలాజీ నెహ్రు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం

**రాష్ట్ర కార్యదర్శిగా బద్యనాథ్ చౌహాన్**



**మహేశ్వరం, డిసెంబర్ 25 (నినాదం) :** రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల పోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆమన గల్లు ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ ఎన్నిక య్యారు. హైదరాబాద్లోని నాంపల్లి టీజీవో భవన్ లో బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారా యణ సమక్షంలో ఎన్నికల అధికారులు కృష్ణ? యాదవ్, రామారావు ఆధ్వర్యంలో బద్యనాథ్ చౌహాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్య క్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమి షనర్ ఖురేషి, సురేశ్ రాథోడ్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం బద్యనాథ్ చౌహాను ఎక్సైజ్ శాఖ అధికారులు సత్కరించి అభినందించారు. అలాగే ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పేకాట స్తావరంపై ఎస్సై సాయికిషోర్ రెడ్డి మెరుపు దాడి

**ముగ్గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు**

**సంక్రాతి పండగ నేపథ్యంలో పేకాట కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు..**



**దమ్మపేట, డిసెంబర్ 25(నినాదం):** పేకాట, కోడిపందాలు నిర్వహిస్తున్న జూదరులపై ఎస్సై సాయికిషోర్ రెడ్డి ఉక్కుపాదం మోపుతున్నారు. మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో స్టేషన్ సిబ్బందితో కలిసి పేకాట స్తావరం పై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4900 రూపాయల నగదు మరియు 52 పేక ముక్కలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనపరచుకున్నారు. నలుగురు వ్యక్తులు అక్కడనుండి పారిపోయారని ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికిషోర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండగ నేపథ్యంలో పేకాట, కోడిపందాల జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు గత మూడు సంవత్సరాల నుండి వివిధ జూద క్రీడల్లో దొరికిన 80 మంది వరకు ముందస్తు బైండోవర్ కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని, ఈ క్రమంలో మండల ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని ఆయన కోరారు.

## ఒరిస్సా ఎన్ కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత పాక హనుమంతు మృతి

**నాలుగు దశాబ్దాలు అజ్ఞాత జీవితం**




**మునుగోడు, డిసెంబర్ 25 (నినాదం):** ఓడిశాలోని కందమాల్ జిల్లా. గుమ్మా అటవీ ప్రాంతంలో, మావోయి స్టులు, భద్రత బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్ ఊయికే ఉన్నారని పోలీసులు ప్రకటించారు. ఆయనపై 1.10 కోట్ల రివార్డ్ కూడా గతంలో ప్రకటించారు. హనుమంతు స్వస్థలం. నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం. చండూర్ మండల, పుల్లెంల గ్రామం. హనుమంతు గత 40 సంవత్సరాల నుండి ఉద్యమంలో పనిచేస్తున్నాడు, వివిధ ఓదలో పనిచేసిన ఆయన, మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషి చేశారు.

**నాలుగు దశాబ్దాలుగా అజ్ఞాత జీవితం..**

పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో మొదటివాడు పాక హనుమంతు అలియాస్ (గణేష్) ఆయన 1961 లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. అందరికంటే పెద్దవాడైన హనుమంతు చండూరులో పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ నల్గొండలో చేశారు. నల్గొండలో డిగ్రీ చేసే రోజుల్లో రాడికల్ యూనియన్ లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం శ్రీనివాస్ అనే ఏబీవీపీ నాయకుని హత్య లో ఆయన కీలక పాత్ర పోషించినట్లు చెబుతారు. ఆ సంఘటన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన తిరిగి ఇంటి వైపు తిరిగి చూడలేదు. ఆయన తల్లిదండ్రులు మరణించినా కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా, స్థాయి,రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవల కాలంలో ఆరోగ్యం బాగా లేదని వార్తలు రావడం జరిగింది. పాక హనుమంతు చిన్నప్పటి నుండి కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని గతంలో వారి కుటుంబ సభ్యులు తెలిపారని పోలీసులు అనేవారు. హనుమంతు తండ్రి పాక చంద్రయ్య సిపిఎం పార్టీలో పనిచేశారు. కాబట్టి హనుమంతు చదువుకునే రోజుల్లో ఉద్యమం వైపు వెళ్లారు. కాగా, హనుమంతు గతంలో సత్తీస్ గడ్ లోని, గరియా బాద్ లో జరిగిన భారీ ఎన్కౌంటర్ లో చనిపోయాడని, సతీష్ గాడ్ పోలీసు అధికారులు వెల్లడించారు. ఆ సమయంలో గ్రామంలో విషాదం నెలకొంది. 45 సంవత్సరాల క్రితం పాక హనుమంతు మావోయిస్టు పార్టీలోకి వెళ్లారు ఈ 45 ఏళ్ల పాటు అజ్ఞాతంలోనే గడిపారు. అయితే నాడు చనిపోయింది హనుమంతు కాదని కుటుంబ సభ్యులు పార్టీ నాయకత్వం ప్రకటించింది. కాగా తాజాగా ఆయన ఒరిస్సా లో మరణించినట్లు పోలీసులు ధృవీకరించారు. తుది శ్వాస విడిచేంతవరకు ప్రజల కోసం పనిచేశారు.

# ధనుర్మాసంలో అన్నప్రసాద ఉత్సవమూర్తిగా దర్శనం



**అల్వాల్, డిసెంబర్25 (నినాదం) :** ధనుర్మాసంలో గురువారం సందరరేగా నేడు జరిగిన తిరుప్పావడ సేవ అన్నకూటోత్సవం రాజ రాష్ట్ర అభివ ృద్ధి కోసం ప్రజలందరూ సుభిక్షంగా అన్న పానాదులకు లోటు లేకుండా ఉండాలని చేసే గొప్ప సేవ ఈ తిరుప్పావడ సేవ. నేడు స్వామి వారు నేత్రదర్శనంలో దర్శనం అనుగ్రహిస్తూ ఉంటారు. స్వామి వారి యొక్క జీవశక్తి ఈ అన్న ప్రసాదంలో ఉంటుంది అట్టి ప్రసాదాన్ని ఉదయం 11 గంటలకు భక్తులందరికీ పంపిణీ చేయబడుతుంది. స్వామివారు అన్న ప్రసాదంలో- ఉత్సవ మూర్తిగా- ధ్రువ బేరంగా మూడు రూపాలలో దర్శనం ఇస్తున్నారు. అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుం బై వెంకటరమచార్యులు కుభక్తులు అభినందనలు తెలుపుతున్నారు

## గాండ్లపేట్ వరద కాలువ గండి మరమత్తులకు
# నిధులు మంజూరు చేయించిన సునీల్ రెడ్డి

**రైతుల పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేసిన సునీల్ రెడ్డి**



**ఆర్మూర్, డిసెంబర్ 25 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట్- దొనకల్ గ్రామాల మధ్య గల జాతీయ రహదారిపై నిర్మించిన వరద కాలువ కు భారీ వర్షాల నేపథ్యంలో గండిపడి రైతులకు రబీ సీజన్లో పంటలు సాగు చేసే రైతులకు సాగునీటి ఇబ్బందులను గుర్తించిన పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి, రైతులకు పంటలు సాగు చేసుకునేందుకు సాగునీరు అందించేందుకు కృషి చేశారు. అంతేకాకుండా వరద కాలువకు పడ్డ గండిని మరమ్మతులు చేసేందుకు, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర భారీ నీటిపారుల శాఖ మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వరద కాలువకు పడకండి మరమ్మత్తులకై 8.52 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. రైతులు వరద కాలువపై మోటర్లు బిగించుకొని వాటి పైనే ఆధారపడి పంటలు సాగు చేస్తారని, రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీరు అందించేందుకు ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని అందించేందుకు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి చొరవ అభినందనీయమని రైతులు పేర్కొంటున్నారు.

## తిరిగి సొంతగూటికి చేరుకున్న మోర్తాడ్ మాజీ సర్పంచ్

**ఆర్మూర్, డిసెంబర్ 25 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ జాతీయ రహదారి ప్రక్కనే గల ప్రజా నిలయ భవనంలో గురువారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మోర్తాడ్ కు చెందిన మాజీ సర్పంచ్ ఎం.ఏ. అజీస్ కాంగ్రెస్ పార్టీలో చేరి సొంత గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిన మాజీ సర్పంచ్ ఎం. ఏ. అజీస్ కు సాధారణంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. %ఖ% ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూతు పురం మైపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, జెడి చిన్న గంగారం, జెడి పెద్ద గంగారం, శెట్టిపల్లి కాంగ్రెస్ నాయకులు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ఎం.ఏ. అజీస్ కు అభినందనలు తెలియజేశారు.



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ
# నియోజకవర్గం నాయకులు సోయం వీరభద్రం

**దమ్మపేట, డిసెంబర్ 25(నినాదం):** మండల పరిధిలోని కొమ్ముగూడెం కాలనీలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలకు పాస్టర్లు, దైవ సేవకులు ఆహ్వానం మేరకు అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం, కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి తో కలిసి క్రిస్మస్ పవిత్రదినం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ యేసుప్రభు జన్మదినం పురస్కరించుకొని క్రైస్తవ సోదర సోదరిమణులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. యేసుప్రభు ప్రేమ దయ శాంతి మార్గాలను చూపించిన క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి సదా ఆచరణీయమని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా సోయం సత్యవతి కి అఖండ విజయం కట్టబెట్టడం సంతోషధాయకమన్నారు. యేసుప్రభు దీవెనలు తో ఈ 5 సంవత్సరాలు గ్రామ అభివృద్ధి ప్రజారంజకంగా గ్రామ పరిపాలన చేయడనికి శక్తి సామర్థ్యాలు యేసుప్రభు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



దైవసేవకులు బిఆర్ఎస్ నాయకులు సోయం రాజుబాబు, కొమ్ముగూడెం వైస్ సర్పంచ్ బుద్దుల శ్రీను, వార్డు సభ్యులు, సోయం మేరి, సోయం సత్యనారాయణ, బుద్దుల కృష్ణ, జోనుబోయిన సుబ్బారావు, కీసరి మల్లికార్జునరావు, పాస్టర్లు తామ ఆధినారాయణ, సోయం నరసింహారావు సంఘ సేవకులు తధితరులు పాల్గొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుప్రభు ప్రేమ దయ శాంతి మార్గాలను చూపించిన క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి సదా ఆచరణీయమని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా సోయం సత్యవతి కి అఖండ విజయం కట్టబెట్టడం సంతోషధాయకమన్నారు. యేసుప్రభు దీవెనలు తో ఈ 5 సంవత్సరాలు గ్రామ అభివృద్ధి ప్రజారంజకంగా గ్రామ పరిపాలన చేయడనికి శక్తి సామర్థ్యాలు యేసుప్రభు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దైవసేవకులు బిఆర్ఎస్ నాయకులు సోయం రాజుబాబు, కొమ్ముగూడెం వైస్ సర్పంచ్ బుద్దుల శ్రీను, వార్డు సభ్యులు, సోయం మేరి, సోయం సత్యనారాయణ, బుద్దుల కృష్ణ, జోనుబోయిన సుబ్బారావు, కీసరి మల్లికార్జునరావు, పాస్టర్లు తామ ఆధినారాయణ, సోయం నరసింహారావు సంఘ సేవకులు తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**రాజేంద్రనగర్ డిసెంబర్ 25 (నినాదం) :** ఘనంగా క్రిస్మస్ వేడుకలు గురువారం రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందరరేగా ఆయన శంషాబాద్ పరిధిలోని బెతనీ ఎంబీ చర్చి,ఎలోహిమ్ గ్రేస్ గాస్పల్ చర్చి మైలార్దేవపల్లి లోని దుర్గా నగర్‌లోని ఈ చర్చిని సందర్శించి క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మించిన రోజైన క్రిస్మస్‌ను అందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. సమాజంలో శాంతి, ప్రేమ, కరుణ కలిగి ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ అటల్ బిహారి
# వాజ్‌పేయ్ శత జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ రాఘవేంద్ర కాలనీ చత్రపతి శివాజీ సర్కిల్ వద్ద వాజ్‌పేయ్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తల పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నేతలు మాట్లాడుతూ దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలు, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణంలో చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. వాజ్‌పేయ్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా, కవి, వక్త, దార్శనికుడు అని, దేశ ఐక్యత, సమగ్ర అభివ ృద్ధి కోసం ఆయన చేసిన క ృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, జిల్లా పదాధికారులు నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, వేముల రమేష్, నటరాజ్ గౌడ్, శ్యామ్ కిరణ్ రెడ్డి, అలాగే బీజేపీ సీనియర్ నాయకులు కీర్తి శ్రీనివాస్, మనీష్, దమ్మని యశ్వంత్, శివ, సతీష్ చక్రవర్తి, ప్రసాద్ శర్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, అటల్ బిహారి వాజ్‌పేయ్ గారి ఆశయాలను ప్రతి కార్యకర్త మనస్ఫూర్తిగా ఆచరించాలని, దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ శత జయంతి ఉత్సవాలు యువతలో దేశభక్తి, జాతీయ భావజాలాన్ని మరింత బలపరిచేలా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, చివరగా వాజ్‌పేయ్ గారి ఆశయాలను కొనసాగించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## శివరాజయ్యని సత్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను

**చింతకింది గోవర్ధన్ గౌడ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** జన సంఘ్ నుండి పార్టీ పనిచేసిన శివరాజ య్యని సత్కరించ డం నా అద ృష్టంగా భావిస్తున్నానని చింతకింది గోవర్ధన్ గౌడ్ అన్నారు. ఆటల్ బిహారీ అటల్ బిహారీ వాజ పేయి శతజయంతి ఉత్సవాల సందరరేగా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్ గౌడ్ గురువారం శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయ కులు, శివరాజ య్యని చందన గర్ లోని వారి నివాసానికి వెళ్ళి కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లా డుతూ శేరిలింగంపల్లి అటల్ బిహారీ వాజపేయిగా పిలుచుకునే శివరాజయ్యని సత్కరించడం నా అద ృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శివరాజయ్యతో 1999లో తాను శేరిలింగంపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా వున్నప్పటినుండి వారితో అనుబంధం ఉన్నదని అన్నారు. ఆయన ఉపన్యా సాల ద్వార, పార్టీకి సంబంధించిన దేశ భక్తి పాటల ద్వార కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేవారని అన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 24 నవంబర్ 2025


## రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన జిల్లా మాజీ అధ్యక్షురాలు అపర్ణ సురేష్..



**సుల్తానాబాద్, డిసెంబర్ 25(నినాదం):** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు పల్లా అపర్ణ సురేష్ దంపతు లు గురువారం హైదరాబాదులోని ఆర్యవైశ్య కా ర్పొరేషన్ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ కల్వ సు జాతను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## మూగజీవాలకు నట్టల మందు పంపిణీ



**ధర్మారం డిసెంబర్ 26 (నినాదం):**
మండలంలోని కిలవనపర్తి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు నట్టల మందు వేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా నూతన పాలకమండలిని ఆ గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు మర్రి అంజయ్య ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజేందర్, మరియు వారి సిబ్బంది, యాదవ సంఘం సభ్యులు మరియు వార్డు సభ్యులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు'



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 25 (నినాదం):**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం యైటింక్లయిన్ కాలనీ సీఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చ్ ఆవరణలో తెల్లవారు జాము నుండే క్రైస్తవ కుటుంబాలు భక్తి శ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రెవరెండ్ కె.బ్యులా వాట్సన్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి బైబిల్ వాక్యాన్ని బోధించారు. క్రిస్మస్ స్టార్ -జ్ఞానులకు త్రోవ చూపినట్టుగా లోకంలోని సకల జనులకు ఆదర్శంగా శాంతి మార్గాన్ని చూపించే విధంగా క్రైస్తవ సమాజం సత్ప్రవర్తనతో మెలగాలని తోటి వారితో స్నేహభావం కలిగి -యేసుక్రీస్తు బోధనలను అనుసరించాలని సూచించారు. యేసుక్రీస్తు జననం విశిష్టతను ఆయన సేవలను వివరిస్తూ కొనియాడారు. అలాగే కాలనీ మరియు పరిసర ప్రాంత ప్రజలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్త్రీల మైత్రి ఆలపించిన ప్రత్యేక కీర్తనలు, యూత్ నృత్యాలు, చర్చ్ డెకరేషన్ పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పి. జాన్ సుందర్, డి.అబ్రహం,జి.శ్రీనివాస్,బి.శామెల్ రాజ్, ఐ.రత్నకుమారి, సిహెచ్.సునీత మోహన్ రావు, ఎం. దీపికా రవీందర్, స్త్రీల మైత్రి , యూత్ మెంబర్స్, సండే స్కూల్ చిన్నారులు సంఘ సభ్యులు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అబాకస్‌లో చిన్నారుల ప్రతిభ



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 25,(నినాదం):**
అబాకస్ వేదిక్ మాథ్స్ లో చిన్నారుల తమ ప్రతిభతో సత్తా చాటారు. యైటింక్లయిన్ కాలనీలోని మంజు అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ అకాడమీ చిన్నారులు అబాకస్ లెవల్-2లో 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అకాడమీ ట్రైనర్ మంజుల తెలిపారు. లెవల్-2లో శ్రీమన్నాయక్, శ్రీజనానాయక్, నిహాన్, విహాన్, శ్రీపూర్వీ, లెవల్-1లో 94శాతం సాధించగా బైరీ వరుణ్ సాయి, సత్యవర్దన్ ఉత్తీర్ణత పొందినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.గణితంలో టాలెంట్ తో సత్తా చాటిన విద్యార్థులను యైటింక్లయిన్ కాలనీలో పలువురు అభినందించారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### యాసంగి పంట కోసం మొండికుంట చెరువు మరమ్మత్తు



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం):**
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా మడిపల్లి గ్రామానికి వ్యవసాయ పంటల కోసం వరప్రదాయనిగా ఉన్న మొండికుంట చెరువు మరమ్మతులు గురువారం నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా చెరువులోని నీరు బయటకి వెళ్లకుండా నిల్వ ఉంచడం కోసం చెరువు చుట్టూ కందకం తవ్వించి చుట్టు కట్ట నిర్మాణానికి మరమ్మత్తులు చేపట్టడం జరిగింది. మడిపల్లి గ్రామ రైతులు యాసంగి పంటను పూర్తిస్థాయిలో పండించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు మడిపల్లి గ్రామ నూతన సర్పంచ్ తిరుమల వెంకటేష్ తెలిపారు.

# ఉన్నత విలువలు భావాలున్న నేత వాజ్‌పేయ్



**హైదరాబాద్,డిసెంబర్25(నినాదం):** దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు. అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నత మైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్తాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## కమనీయం.. రమనీయం పంబ ఆరట్టు ఉత్సవం



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం) :**
అపర శబరిమలగా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయంలో పంబ ఆరట్టు ఉత్సవాన్ని అయ్యప్ప భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామియే శరణం శరణం అయ్యప్ప అంటూ వందలాది మంది అయ్యప్ప మాలధారుల నామస్మరణతో జమ్మికుంట పట్టణం మారుమోగిపోయింది. జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పంబ ఆరట్టు ఉత్సవాన్ని కేరళ వాయిద్య బృందం చే అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళల కోలాట నృత్యాలు డప్పు చప్పుల మధ్య అయ్యప్ప నామస్మరణతో జమ్మికుంట పట్టణం మారుమోగిపోగా భక్తులు తమ వద్దకు వచ్చిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపంలో గల కోనేటిలో అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించి నవవిధ అభిషేకాలతో అభిషేకము చేసి అంగరంగ వైభవంగా పూజలను నిర్వహించారు. అయ్యప్ప స్వామి మండల పూజా ముగింపు సందర్భంగా శుక్రవారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు సిరిమల్లెజేందర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సిరిమల్లె జయేందర్, మనోహర్, సదా చారి, ప్రతాప్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ శివ ప్రసాద్, అశోక్, శ్రీను తోపాటు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం జరిగే గోపా స్వర్ణోత్సవాలను జయప్రదం చేయండి



**సుల్తానాబాద్, డిసెంబర్ 25(నినాదం):**
శుక్రవారం హైదరాబాదులో జరిగే గోప స్వర్ణోత్సవాల సమావేశాలను జయప్రదం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్ గోప గౌడ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనం తరం ఆ యన మాట్లాడుతూ, గౌడ జాతి ఎదుర్కొంటున్న సమస్యలు,యువతకు సరైన విద్య,ఉపాధి,రాజకీ య రంగంలో అవకాశం కలిగించేలా గౌడ ప్రాతినిధ్యంపై గోప సంస్థ ఏర్పడి 50 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా 26న హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన గోపా స్వర్ణోత్సవాలకు ఉమ్మడి జిల్లా లో ని అధిక సంఖ్యలో గోప సభ్యులు పాల్గొని సమావేశంను విజయ వంతం చేయాలన్నారు. గోప అధ్యక్షులు మంద రమేష్ గౌడ్ ప్రదా న కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్, ట్రెజరర్ కొక్కిస దేవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు అడ్డగుంట రాజేందర్ గౌడ్, పడాల స్వామిగౌడ్,వీరుగోని శ్రీని వాస్ గౌడ్,కరుణాకర్ గౌడ్,రవీందర్ గౌడ్,కిరణ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితర గోప సభ్యులు పాల్గొ న్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం):**
బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్పేయి జయంతి వేడుకలు గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించి, వాజపేయి చిత్రపటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ వాజపేయి గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశం కోసం సేవ చేసిన మహనీయులు, రాజకీయ నాయకులలో అజాత శత్రువు గా పేరుగాంచిన అటల్ జీ ని కొనియాడారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, పార్టీలు ఏర్పడతాయి, కనుమరుగవుతాయి కానీ దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుందని అటల్ జీ అన్నారని గుర్తు చేశారు. అణు పరీక్షలు చేయొద్దని అమెరికా లాంటి దేశాలు హెచ్చరించిన అణు పరీక్షలు చేసి దేశ సత్తాని ప్రపంచ దేశాలకు చూపించారని, పాకిస్థాన్ పై 1999లో కార్గిల్ యుద్ధంలో వాజపేయి హయాంలో గెలిచామని, భావితరాలకు అటల్ జీ జీవితం స్ఫూర్తి అని కొనియాడారు, భారతరత్న అటల్ బీహారి వాజ్పేయి జయంతి రోజున సుపరిపాలన దినోత్సవం కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు.అటల్ జి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, గంగాభవాని, బూరుగుపల్లి రాము, తూడి రవిచందర్, వేముల జగన్, ఉడుగుల మహెందర్, కురిమిళ్ళ అశోక్, రామస్వామి, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, బొజ్జ శరత్, నాగపూరి విజయ్, దొడ్డే వేణు, ముదాం సురేష్ పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఫైర్ స్టేషన్ సమీపంలో గల బెతస్థా ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బెతస్థ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా పాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ వేడుకను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు పెతస్థా ప్రార్థన మందిరంలో క్రిస్మస్ పండుగ వేడుకకు హాజరైన వారిని ఉద్దేశించి ఫోన్లో మాట్లాడుతూ సత్యం ప్రేమతో పాటు ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ప్రయాణించాలని ఆయన నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కోరారు. నియోజకవర్గంలోని క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

**హనుమండ్లపల్లి చర్చిలో...**
మున్సిపల్ పరిధిలోని హనుమాన్ల పల్లె లో గల చర్చిలో పాస్టర్ జాషువా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన 30 కి కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం ఆనందకరంగా ఉందని క్రిస్టియన్ సోదరులందరికీ గత ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఏసు ప్రభువు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటూ బైబిల్ లోని ప్రతి వ్యాఖ్యాన్ని పరిశుద్ధాత్మతో పాటించాలని పేర్కొన్నారు

## కొల్లూరులో జంట హత్యలకలకలం

**సంగారెడ్డి,డిసెంబర్25(నినాదం):**
సంగారెడ్డి జిల్లాలో జంట హత్యలు కలకలం రేపాయి. ఓ మహిళ ఆమె కొడుకును హత్య చేసిన యువకుడు అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్ని గ్రామానికి చెందిన శివ, మహబూబ్ నగర్ జిల్లా వనపర్తికి చెందిన చంద్రకళ గత కొంతకాలంగా కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జేపీ కాలనీలో లీవ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉంటున్నారు. చంద్రకళకు ఇప్పటికై పెళ్ళై ఒక కుమారుడు ఉన్నాడు. ఏమయ్యిందో తెలియదు కానీ బుధవారం రాత్రి చంద్రకళ, ఆమె కుమారుడు రేవంత్ (14)ను శివ హత్య చేశాడు. అనంతరం తాను గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శివను చికిత్స కోసం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. హత్యలకు గల కారణాలు ఆరా తీస్తున్నారు. శివరాజ్, చంద్రకళ తమను తాము భార్యాభర్తలుగా పరిచేయం చేసుకున్నారని స్థానికులు తెలిపారు. జంట హత్యలతో స్థానిక కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## రేవంత్ మాటలతో సిఎం కుర్చీ పరువు పోతోంది

### -ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్



**హైదరాబాద్, డిసెంబర్ 25(నినాదం):**
విలువలతో కూడిన రాజకీయాలు చెయ్యాలి. అలాంటి విలువలు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో లేవని.. రేవంత్ రెడ్డి బూతులతో పోటీపడుతున్నాడని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే ముఖ్యమంత్రి కుర్చీ పరువు పోతుంది. రేవంత్ రెడ్డిలా మేము బూతులు మాట్లాడవచ్చు. కేసీఆర్ మాకు సంస్కారం నేర్పించారు. రియల్ ఎస్టేట్ రంగంలోమొత్తం బ్రోకర్ దందా జరుగుతుంది. కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రా ప్రాంతానికి తరలించుకొని పోతుంటే, జరుగుతున్నఅన్యాయంపైన కేసీఆర్ మాట్లాడారు. కృష్ణార్జునులు అయిన కేటీఆర్, హరీష్ రావులనే కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అభివృద్ధి చేసి చూపించాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కుంటుపడిరది. నల్లమల బిడ్డను అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన తరువాత పాలమూరు జిల్లాకు ఏం చేశావో సమాధానం చెప్పు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కాబోతున్నాడు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాసి పెట్టుకోండి. జేజమ్మ దిగి వచ్చిన బీఆర్ఎస్ పార్టీని ఏం చెయ్యలేరని ధీమా వ్యక్తం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### -నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్
### -పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం

**హైదరాబాద్,డిసెంబర్25(నినాదం):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియనుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ర%ఝ% సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

## రేవంత్ రెడ్డి భాష మార్చుకో లేకుంటే ప్రజలే నిన్ను మార్చేస్తారు

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు

**హైదరాబాద్, డిసెంబర్ 25(నినాదం):** సిఎం రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు పలికారు. బూతుల పురాణం మాట్లాడడమే సరిపోతుందని, కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టగానే రేవంత్ రెడ్డికి లాగు తడిచి పోయిందన్నారు.. అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే వైన్స్ లు బంద్ చేయాలి. రేవంత్ రెడ్డి ఇంట్లో ఉండే బంధువులు మందు తాగడం లేదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఉన్నంత కాలం దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం ఖాయం అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందన్నరు. కేటీఆర్ కంటే అందగాడివా..? నువ్వు రేవంత్ రెడ్డీ... మేకపోతులా ఉండే నువ్వు కేటీఆర్ అందం గురించా మాట్లాడేది..? అని ప్రశ్నించారు. హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్, హరీష్ రావు గురించా నువ్వు మాట్లాడేది. తెలంగాణ బాపు కేసీఆర్‌ను పట్టుకొని నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నావు. కేటీఆర్‌ను పట్టుకొని నీ అవ్వా అని మాట్లాడతవా. బూతులు తిట్టే వాడు మా ఊర్లో ఒకడు ఉన్నడు, వాడికి నీకు పోటీ పెడతాం. రేవంత్ రెడ్డి భాష చూస్తుంటే సొంత మనవడే భయపడేలా ఉన్నాడని చిరుమర్తి అన్నారు. పిట్టలదొర కంటే హీనంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. కేసీఆర్‌కు నాలుగున్నర కోట్ల మంది దీవెనలు ఉన్నాయని గుర్తుంచుకో అంటూ హెచ్చరించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
26 డిసెంబర్ 2025



## అకస్మాత్తుగా కారులో మంటలు, పూర్తిగా దగ్ధమైన కారు

**మల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం) :**

కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన సంఘటన మల్లాపూర్ గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. కోరుట్ల పట్టణానికి చెందిన కుటుంబం అడెల్లి పోచమ్మ దేవాలయంకు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మల్లాపూర్ గ్రామ శివారులో ఓ పిల్లాడికి కాలకృత్యాలు రావడంతో కారును డ్రైవర్ అపాడు. కారు ఇంజన్ ముందు భాగంలో పొగలు మంటలు ఎగిసిపడ్డాయి. అప్రమత్తమైన డ్రైవర్ కార్ లో ఉన్న అందరిని సురక్షితంగా బయటకు దింపాడు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పారు. కారు అగ్నికి పూర్తిగా దగ్ధమైన పోయింది.



## జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గాస్పల్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### పిల్లల మధ్య కేక్ కట్ చేసిన పాస్టర్ జాన్ ముసుగుల్లా

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మహదేవపురంలోని గాస్పల్ చర్చిలో జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చర్చి పాస్టర్ జాన్ ముసుగుల్లా చర్చికి హాజరైన పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులందరూ ఐకమత్యంగా ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారికి చేతన అందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం చర్చికి హాజరైన క్రిస్టియన్ సోదర సోదరీమణులందరూ ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 1 వరకు బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**చింతపల్లి, డిసెంబర్ 25 (నినాదం)**

మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 30వ తేదీ నుంచి నూతన సంవత్సరం జనవరి ఒకటి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ చైర్మన్ మంచిగంటి ధనంజయ్య తెలిపారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం ఆయన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా పారాయణము జరుగుతుందని తెలిపారు. 31వ తేదీన శ్రీ గణపతికి 108 అధర్వ శీర్ష అభిషేక కార్యక్రమం, ఉదయం 10 .00 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం, రాత్రి 12 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా కు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి ఒకటో తేదీన నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో ఘనంగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గోడకొండ్ల గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన కాశగోని వెంకటయ్య , స్థానిక గ్రామ సర్పంచిగా ఎన్నికైన కాసారపు శ్వేతా శ్రీనివాసులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఆలయ గోశాల నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు తడకమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చింతపల్లి, డిసెంబర్ 25 ( నినాదం)**


మండలంలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. మండలంలోని తీదేడు, నసర్లపల్లి, హరిజనాపురం, కురుమపల్లి , కురుమేడు, గోడకొండ్ల, గ్రామాల్లోని చర్చిలలో ప్రార్థన నిర్వహించారు.మండల కేంద్రంలోని బేతెల్ ప్రార్థన మందిరంలోపాస్టర్ పురుషోత్తం , నీలమ్మ, సునిత,మధు ,సుధాకర్ ,నిరంజన్ ,సురేష్ ,వెంకటయ్య , తదితరులు ప్రార్థన కార్యక్రమంలోపాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం)**




నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్ నగర్‌లోని జీసస్ లవ్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవులకు తినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీలకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.క్రిస్మస్ వేడుకల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం రూ.21 కోట్లు నిధులు కేటాయించింది, రాష్ట్రవ్యాప్తంగా అన్ని చర్చిలకు కలర్ లైటింగ్కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు.ప్రతి చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేశామని గుర్తుచేశారు. చర్చి ఫాదర్ ప్రతి నిధులు రోడ్డు అవసరం ఉందని కాగానే వెంటనే రోడ్డు పనులు చేపట్టారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీగా అన్ని మతాలను, అన్ని కులాలు సమానంగా చూస్తుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రిస్టియన్లను ఎంతగా ఆదరిస్తుంది, కాంగ్రెస్ పార్టీకి కూడా అంతే ఆశీర్వాదం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పె గంగారెడ్డి, మైనారిటీ శాఖ చైర్మన్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి,ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, చర్చి ఫాదర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్‌లో హిందూల పై దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

### ఆర్ఎల్ నగర్లో బంగ్లాదేశ్ అధ్యక్షుని దిష్టి బొమ్మ దహనం

**కీసర, డిసెంబర్ 25, (నినాదం)**

కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని ఆర్ ఎల్ నగర్ బస్ స్టాప్ నుండి ఆర్ టి సి కాలనీ బస్ స్టాప్ వరకు బంగ్లాదేశ్ లో హిందూలు పై జరుగుతున్న దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ తీయడం, అనంతరం బంగ్లాదేశ్ అధ్యక్షుని దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం వివేకానంద యూత్ అధ్యక్షుడు మల్యాల మధు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, మాజీ ఎంపీటీసీ బలరాం, మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి, పోతం శెట్టి వేంకటేశ్వరరావు, శ్రీనివాసరాజు, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి శారద, కాలనీ మహిళాలు, యువకులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

## బోర్ల గూడెంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మహాముత్తారం, డిసెంబర్ 25(నినాదం):**



మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో ఐఇఎం చర్చి లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ అజ్మీర ధరంసింగ్ పాల్గొని కేక్ కట్ చేసి సహోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు దయవల్ల ప్రజలందరూ బాగుండాలని వేడుకున్నారు. పాటలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రాహుల్, వావిళ్ళ పాపయ్య,డబ్బా ఎర్రయ్య, మాలోత్ సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు గంట కొండల్రెడ్డి,జంగపల్లి వెంకటరయ్య, ముదురుకొల్లా రవి, పంతకాని రాజు, పుల్యాల పోచయ్య తదితరులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రేమకు ప్రతిరూపం క్రిస్మస్ పండగ

**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 25 ( నినాదం)**




ప్రేమకు ప్రతిరూపం క్రిస్మస్ పండుగని పాస్టర్ సామ్ సన్ మామిడి అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన సత్యమార్గం విశ్వమంతటికీ ప్రేమను పంచిందని ఆయన జీవితం ఒక సందేశమని తెలిపారు. ప్రతి మనిషి జీవనశైలిలో ఆయన చూపిన ప్రేమ కరుణ ఉంటుందని అన్నారు. అనంతరం క్రిస్టియన్ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేసమ్మ, రంజిత్ ఓపిర్ ,బ్రదర్ రాజు, ఫౌల్, ఏసు పాదం,సందీప్ శివ కుమార్ ,వంశీ ,తదితరులు పాల్గొన్నారు.

## పెన్సిల్ మొనపై ఏసు ప్రభువు శిలువ

**కోదాడ/నినాదం:**

కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు వేగ్గలం నరేశ్ చారి క్రిస్మస్ సందర్భంగా పెన్సిల్ మొనపై ఏసు ప్రభువు శిలువ చెక్కి తన కళాత్మకతతో తన మత సామరస్యాన్ని చాటుకున్నాడు. నరేశ్ చారి గతంలో సూక్ష్మ వస్తువులు బియ్యం, పప్పు, చింత గింజలు, సుద్ద ముక్కలపై పలు అద్భుత కళా ఖండాలు చెక్కి పలువురి మన్నలను పొందాడు. సూక్ష్మ కళలో రాణిస్తున్న చారిని పలువురు అభినందించారు.





### జర్నలిస్ట్ బాలకృష్ణ కుటుంబానికి

## మాజీ గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావు పరామర్శ

**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 25(నినాదం)**

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ సతీమణి సరిత ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుంది.విషయం తెలుసున్న, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా అనారోగ్యానికి కలిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని సూచించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు దిగజర్ల శ్రీనివాస్,బీ ఆర్ ఎస్ నాయకులు గంట్ల శ్రీనివాస్ రెడ్డి,కురవి మధు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సిద్దిపేట (దుబ్బాక)నినాదం :**

తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో క్రైస్తవ సోదరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా జరుపుకున్నారు. వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల లక్ష్మన్ గౌడ్,పంది రాజు,పత్కుల వెంకటేశం, బెజ్జనబోయిన అనిల్,నాయకులు ఏరోళ్ళ అర్జున్, నాగరాజు,స్వామి, భాను,కరుణాకర్, ప్రవీణ్,మీడియా సోదరులు రవీందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




## కల్వకుర్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, డిసెంబర్ 25 (నినాదం) : కల్వకుర్తి పట్టణంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంబి వార్కిటిన్ మెమోరియల్ చర్చి తో పాటు ఆయా చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంబి వర్కంటిన్ మెమోరియల్ చర్చి లో ఉదయం నుంచి నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యేసు ప్రభువును కొలుస్తు భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు కీర్తనలు అల రించాయి, ఈసందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టత ను వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు చర్చిలకు వెళ్లి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఏసుక్రిస్తు అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లు ఆంజనేయులు, రమేష్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు, సంతు యాదవ్, ఎంబి సంఘం చర్చి చైర్మన్ జోవాన్న విల్సన్, స్టీవెన్ సన్, రామస్వామి, జగదీష్, కృష్ణమూర్తి, వింజమూరు రాజు, ప్రేమ్ కుమార్, నేరటి రవి, జ్యోతి ప్రసాద్, నందు, చింటూ, బొల్లె రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతంగా ఎదిగి సమాజ సేవకు తోడ్పాటు అందించాలి






### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 25 (నినాదం)**

ఉన్నతంగా ఎదిగి సమాజసేవకు తోడ్పాటు అందించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం తిరుపతిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం హైదరాబాదులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి హాజరై నాగం తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాగం తిరుపతి రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టాయిశ్వర్యలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగం తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు, జెడ్.పి.టి.సి భీమన్న, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, నాయకులు శేషివర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు

## బజరంగ్ దళ్ నూతన మండల ప్రముఖ్‌కు సన్మానం

**చేవెళ్ల డిసెంబర్ 25 (నినాదం):**



నూతన మండల బజరంగ్ దళ్ ప్రముఖ్‌గా నియమితులైన ధర్మసాగర్‌కు చెందిన శివను బీజేపీ నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, అనంత్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో బజరంగ్ దళ్ కార్యకలాపాలు చురుకుగా నిర్వహిస్తూ హిందూ పరిరక్షణ, దేశ సేవలో కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మాజీ సైనికుడు

### పేద విద్యార్థికి సైకిల్ అందజేత



**మహాముత్తారం, డిసెంబర్ 25(నినాదం):**

దేశరక్షణకు సేవలు అందించిన ఓ మాజీ సైనికుడు మరోసారి తన మానవత్వం చాటుకున్నాడు, మహాముత్తారం మండ లం అన్సాన్‌పల్లికి చెందిన మాజీ సైని కుడు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ రాజ్‌కుమార్(ఢిల్లీ రాజు) ఓ పేదింటి బిడ్డకు చేయూతనిచ్చాడు, అన్సాన్‌పల్లి నుంచి గొర్లవీడు ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జకినేపల్లి హర్ష ప్రతిరోజు కాలినడకన వెళ్తున్నవిషయాన్ని తెలుసుకున్న ఆయన గురువారం రూ.7వేల విలువ చేసే సైకిల్ కొని ఇచ్చాడు. ప్రజా సేవలో బాగంగానే తాను విద్యార్థికి సాయం అందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్పుట్టపాక శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాల రాజేందర్, యూత్ ప్రెసిడెంట్ బానోత్ సమ్మయ్య, మాజీ సర్పంచ్ సజ్జల సారయ్య, సీనియర్ నాయకులు తోట్ల సమ్మయ్య,ఎడ్ల కొమురయ్య,యువ నాయకులు సజ్జల తిరుపతి లావుడ్యా శ్రీనివాస్, బానోత్ తిరుపతి,లావుడ్యా నరేష్, గుగులోత్ రాజు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**దమ్మపేట, డిసెంబర్ 25(నినాదం):**



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామం చర్చ్ లో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలలో పాస్టర్, మరియు వార్డు సభ్యులు మేడి వెంకట్రావు ఆహ్వానం మేరకు సీనియర్ నాయకులు జలగం వాసుబాబు, రావుల శ్రీను, సర్పంచ్ యాట్ల రాందాస్, ఉపసర్పంచ్ ముత్తిని రామకృష్ణ లు పాల్గొని క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ దిశలో బి ఆర్ ఎస్ నాయకులను, పెద్దలను పాస్టర్ వెంకట్రావు ఘనంగా శాలువాతో సన్మానించి కిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని అందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు మచ్చల ముత్యాలు, మచ్చల శ్రీను, రావుల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

### ఖానాపురం లో ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు...



**కోదాడ/అనంతగిరి (నినాదం):**

యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అని అందరికీ రక్షకుడని...యేసుక్రీస్తు ప్రేమ, శాంతి, సత్యం యొక్క ప్రతీక అని ఖానాపురం గ్రామ సర్పంచ్ కంటూ లాజర్ అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రామంలోని చర్చ్ తో పాటు తోకల శ్రీను, సోమపంగు సుధాకర్ స్వగృహంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడారు...యేసుక్రీస్తు మానవాళి కి రక్షకుడనీ ఆయనను నమ్మిన వారికి శాశ్వత జీవం ఇచ్చాడని కొనియాడారు.యేసుక్రీస్తు అందరికీ ప్రభువు ఆయన బోధనలు మనకు మార్గదర్శకం అన్నారు. యేసుక్రీస్తు గొప్పతనాన్ని, ఆయన బోధనలను, ఆయన ప్రేమను తెలియజేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు గింజుపల్లి రఘు, గ్రామ ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉయ్యాల వీరయ్య గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, వార్డు మెంబర్లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, గాదే మాధవి గోపి, తోకల ఉపేందర్ పాల్గొన్నారు

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 27 డిసెంబర్ 2025


## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బంగారయ్య



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం) :**
గోపాల్ పేట మండలం పొలికేపహాడ్ గ్రామానికి చెందిన సింగరాపు పెద్ద చిన్నయ్య అనారోగ్యతో బాధ పడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. మానవతా దృక్పథంతో రూ.2000 బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయన మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, పెద్దలు,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘ యూత్ కార్యవర్గం ఎన్నిక

- జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ముద్రవేని సురేష్
- మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు



**మల్హర్, డిసెంబర్ 25 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీపరిధిలోని తాడిచెర్ల లో ముదిరాజ్ యూత్ సభ్యులు 150 మంది తో జిల్లా యూత్ఉపాధ్యక్షులు ముద్రవేని సురేష్, మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు,యూత్ మండల అధ్యక్షులు ఆకుల సత్తిష్ ఆధ్వర్యంలో గ్రామ యూత్ కమిటీఏన్నికొవడం జరిగింది. అధ్యక్షులు గా ఆకుల సంతోష్,ఉపాధ్యాయులు ఆకులరాకేష్, ప్రధాన కార్యదర్శి గోస్కుల ప్రశ్రాంత్, కోశాధికారిగా కుంటశ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా గంగుల తిరుపతి, ముఖ్య సలహాదారు లుగాబొనగిరి చరణ్ ప్రచార కార్యదర్శిగా ఆకుల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్గామల్లవేని రమేష్, కుంట నరేష్,గౌరవ అధ్యక్షులుగా ఉదరి సంపత్, చిగిరినగేష్, బొనగిరి లక్ష్మణ్, గౌరవ సలహాదారుగా సిద్ధి రాము, తిప్పనవేని రాజు,కార్యవర్గ సభ్యులుగా ఆకులు నవీన్, బొంతల కార్తిక్, తిప్పని శ్రావణ్,గరిగంటి హరీష్, ఆకుల ఓంకార్, కారుపాకల మహేష్, ఆకుల రవిందర్, ముద్రవేనిశ్రావణ్, చిగురు మధు, డోల్క కుమార్, కుంట రమేష్, చొప్పరి మురళి నిఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్సంఘం తరపున ఎలాంటి సమస్యలు పరిష్కారం కొరకై పాటుపడుతామని గ్రామ సమస్యలలోముందుండి పోరడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘంపెద్దమనుషులు ఆకుల నర్సింగం, గంగుల శ్రీనివాస్, ఆకుల రాజయ్య, బొనగిరిరాజయ్య, అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## ప్రాణాలకు భద్రతే ప్రథమ లక్ష్యం

**ప్రమాదకర చెట్లను తొలగింపు పనులు ప్రారంభించిన నూతన సర్పంచ్ గడ్డం క్రాంతి**



**మల్హర్, డిసెంబర్ 25 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం లో చిన్నతుండ్ల గ్రామంలోని మూలమలుపు వద్ద రోడ్డు పక్కన ఉన్న భారీ చెట్లు ప్రమాదకరంగా మారడంతో ఈవిషయాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ గడ్డం క్రాంతి,వెంటనేస్పందించి, ఎలాంటి ఆలస్యం లేకుండా చెట్ల తొలగింపు పనులనుప్రారంభింపజేశారు రోజు రోజుకు రోడ్డు పై ప్రయాణికులు, పాఠశాలవిద్యార్థులు, రైతులు ఎదుర్కొంటున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకునిజేసీబీ సహాయంతో చెట్లను తొలగిస్తూ రహదారిని సురక్షితంగా మార్చే దిశగాచర్యలు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల భద్రతే నాప్రథమ బాధ్యత అన్నారు. చిన్నతుండ్ల గ్రామంలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నఅన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందుచెప్పిన మాటలకు కట్టుబడి, మాటలకే పరిమితం కాకుండా పనులతోనే నాయకత్వాన్నిచూపిస్తున్న సర్పంచ్ గడ్డం క్రాంతి, గ్రామ అభివృద్ధి, రహదారుల భద్రత,మౌలిక వసతుల కల్పనలో ఇకపై మరింత వేగంగా పనులు జరుగుతాయని తెలియజేశారు.

## యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

**కోదాడ/అనంతగిరి (నినాదం):**



యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అని అందరికీ రక్షకుడని...యేసుక్రీస్తు ప్రేమ, శాంతి, సత్యం యొక్క ప్రతీక అని ఖానాపురం గ్రామ సర్పంచ్ కంటూ లాజర్ అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రామంలోని చర్చ్ తో పాటు తోకల శ్రీను, సోమపంగు సుధాకర్ స్వగృహంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడారు...యేసుక్రీస్తు మానవాళి కి రక్షకుడనీ ఆయనను నమ్మిన వారికి శాశ్వత జీవం ఇచ్చాడని కొనియాడారు.యేసుక్రీస్తు అందరికీ ప్రభువు ఆయన బోధనలు మనకు మార్గదర్శకం అన్నారు. యేసుక్రీస్తు గొప్పతనాన్ని, ఆయన బోధనలను, ఆయన ప్రేమను తెలియజేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు గింజుపల్లి రఘు, గ్రామ ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉయ్యాల వీరయ్య గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, వార్డు మెంబర్లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, గాదే మాధవి గోపి, తోకల ఉపేందర్ పాల్గొన్నారు.

# ఒరిస్సా ఎన్‌కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత పాక హనుమంతు మృతి

**మునుగోడు, డిసెంబర్ 25 (నినాదం):**
ఓడిశాలోని కందమాల్ జిల్లా. గుమ్మా అటవీ ప్రాంతంలో, మావోయిస్టులు, భద్రత బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్ ఊయికే ఉన్నారని పోలీసులు ప్రకటించారు. ఆయనపై 1.10 కోట్ల రివార్డ్ కూడా గతంలో ప్రకటించారు. హనుమంతు స్వస్థలం.నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం. చండూర్ మండల, పుల్లెంల గ్రామం. హనుమంతు గత 40 సంవత్సరాల నుండి ఉద్యమంలో పనిచేస్తున్నాడు, వివిధ ఓదలో పనిచేసిన ఆయన, మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషి చేశారు.

**నాలుగు దశాబ్దాలుగా అజ్ఞాత జీవితం...**





పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో మొదటివాడు పాక హనుమంతు అలియాస్ (గణేష్) ఆయన 1961 లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. అందరి కంటే పెద్దవాడైన హనుమంతు చండూరులో పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ నల్గొండలో చేశారు. నల్గొండలో డిగ్రీ చేసే రోజుల్లో రాడికల్ యూనియన్ లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం శ్రీనివాస్ అనే ఏబీవీపీ నాయకుని హత్య లో ఆయన కీలక పాత్ర పోషించినట్లు చెబుతారు. ఆ సంఘటన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన తిరిగి ఇంటి వైపు తిరిగి చూడలేదు. ఆయన తల్లిదండ్రులు మరణించినా కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా, స్థాయి,రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవల కాలంలో ఆరోగ్యం బాగా లేదని వార్తలు రావడం జరిగింది. పాక హనుమంతు చిన్నప్పటి నుండి కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని గతంలో వారి కుటుంబ సభ్యులు తెలిపారని పోలీసులు అనేవారు. హనుమంతు తండ్రి పాక చంద్రయ్య సిపిఎం పార్టీలో పనిచేశారు. కాబట్టి హనుమంతు చదువుకునే రోజుల్లో ఉద్యమం వైపు వెళ్లారు. కాగా, హనుమంతు గతంలో సత్తీస్ గడ్ లోని, గరియా బాద్ లో జరిగిన భారీ ఎన్కౌంటర్ లో చనిపోయాడని, సతీష్ గాడ్ పోలీసు అధికారులు వెల్లడించారు. ఆ సమయంలో గ్రామంలో విషాదం నెలకొంది. 45 సంవత్సరాల క్రితం పాక హనుమంతు మావోయిస్టు పార్టీలోకి వెళ్లారు ఈ 45 ఏళ్ల పాటు అజ్ఞాతంలోనే గడిపారు. అయితే నాడు చనిపోయింది హనుమంతు కాదని కుటుంబ సభ్యులు పార్టీ నాయకత్వం ప్రకటించింది. కాగా తాజాగా ఆయన ఒరిస్సా లో మరణించినట్లు పోలీసులు ధృవీకరించారు. తుది శ్వాస విడిచేంతవరకు ప్రజల కోసం పనిచేశారు.

## యేసు క్రీస్తు జననం ప్రేమకు, శాంతికి ప్రతీక : జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** యేసు క్రీస్తు జననం ప్రేమకు, శాంతికి ప్రతీక అని వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలోని న్యూ లైఫ్ చర్చి ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నియోజకవర్గం నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం ప్రేమకు, క్షమకు, శాంతికి ప్రతీక అని అన్నారు. ఈ క్రిస్మస్ మన హృదయాల్లో ద్వేషానికి స్థానం లేకుండా, ప్రేమను, మానవత్వాన్ని పంచుకునే శక్తిని కలిగించాలని ఆకాంక్షించారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధులకు,క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి



నియోజకవర్గం కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉరిటీ వెంకట్ రావు, కట్ల శేఖర్ రెడ్డి, మిరియాల ప్రీతం, రవి కుమార్ నాయీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సునామీలపై అవగాహన అవసరం

**హైదరాబద్, నినాదం:** సరిగ్గా రెండు దశాబ్దాల కిందట భయంకరమైన అలలు లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాయి. 2004 డిసెంబరు 26న ఇండొనేసియాలోని సుమత్రా తీరంలో ఒక్కసారిగా భారీ కుదుపు. 9.3 తీవ్రతతో హిందూ మహా సముద్ర గర్భంలో వచ్చిన భూకంపం ప్రళయాన్ని తలపించింది. దాని ఉద్ధృతితో ఒక్కసారిగా విరుచుకు పడిన సునామీ పెను విషాదాన్ని మిగిల్చింది. ఆ భూకంపం ధాటికి 23 వేల 'హిరోషిమా' తరహా అణుబాంబులు పేలినంత శక్తి విడుదలైనట్లు శాస్త్రవేత్తలు గుర్తించారంటే అది ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. భూకంప కేంద్రం నుంచి సముద్రంలో మొదలైన రాకాసి అలలు సునామీలా దూసుకొచ్చి... భారత్ సహా 14 దేశాల్లో భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కలర్ లిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి.

# కుష్టు వ్యాధిగ్రస్తులకు దేవుడు బాబా ఆమ్టే

**డిసెంబర్ 26...బాబా మురళీధర్ దేవదాస్ ఆమ్టే జయంతి**



ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణ గారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన మహోన్నత వ్యక్తి బాబా ఆమ్టే. సంఘ సేవకుడిగా ప్రసిద్ధి గాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా భావించ బడ్డారు. ఆమ్టే భారతీయ సామాజిక కార్యకర్త, లక్ష్య సిద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి. సామాజిక సేవే పరమావధిగా ఎంచి, జీవితాన్ని అందుకు దారవోసిన ధన్య జీవి ఆయన.కుష్టురోగుల సేవలకై చంద్రా పూర్ జిల్లాలో ఆనంద్వన్ ఆశ్రమాన్ని స్థాపించి అయన కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన త్యాగశీలి. అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన మహనీయుడు. డిసెంబర్ 26, 1914లో మహా రాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్ ఘాట్లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబం లో జన్మించాడు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. బాబా అనేది తల్లిదండ్రులు పెట్టిన ముద్దు పేరు. న్యాయ శాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభిం చాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయం లో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితు డైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమం లో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడే వాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటు పడ్డాడు.బాబా ఆమ్టే స్థాపించిన మూడు ఆశ్రమాల్లో ఆనంద్వన్ మొదటిది. కుష్టురోగుల సంక్షేమానికి మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో ఈ ఆశ్రమాన్ని 1951లో స్థాపిం చాడు. ఆనంద్వన్ వరోరాకు దగ్గరలోని అటవీ ప్రాంతంలో 50 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని ప్రారంభిం చాడు. అది క్రమ క్రమంగా పెద్దదై నేడు 500 ఎకరాలకు విస్తరించింది. ఆ రోజులలో కుష్టురోగులకు సమాజం నుంచి వెలివేసేవారు. అలాంటి వారి కొరకు ఆశ్రమాన్ని స్థాపించి కుష్టు రోగులను చేరదీసి వారితో పాటు అతడు కూడా అక్కడే వారి సంక్షేమం చూస్తూ గడపటం గొప్ప విషయం. కుష్టువ్యాధి ఒక అంటు రోగమని, కుష్టు రోగులను తాకినా ఆ వ్యాధి వస్తుందనే ప్రచారంలో ఉన్న సమయంలో బాబాఆమ్టే ఆ వదంతులను త్రిప్పి కొట్టడానికి స్వయంగా ఒక కుష్టురోగి నుంచి బాసిల్లి క్రిములను తన శరీరంలో ఇంజెక్షన్ ద్వారా ఎక్కించుకున్నాడు. కుష్టు రోగులకై బాబాఆమ్టే తదనంతరం సోమనాథ్, అశోకవన్ ఆశ్రమాలను కూడా స్థాపించాడు. సమాజసేవ విషయంలో ఆనంద్వన్ ఆశ్రమం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది. ఆనంద్వన్ కై బాబా ఆమ్టేకు 1983లో డేమియన్ డట్టన్ లెప్రసీ సంస్థనుంచి డేమియన్ డట్టన్ అవార్డు కూడా లభించింది. ప్రస్తుతం ఆనంద్వన్ రెండు ఆసుపత్రులను, ఒక విశ్వ విద్యాలయాన్ని, ఒక అంధుల కొరకు పాఠశాలను, ఒక అనాథ శరణాలయాన్ని కలిగిఉంది. ఈ ఆశ్రమంలో 5000కు పైగా నివసిస్తున్నారు.

**బాబా ఆమ్టే, గాంధీజీ సిద్ధాంతాలు** బాబా ఆమ్టే గాంధీజీ సిద్ధాంతాలను నమ్మిన వ్యక్తి పూర్తిగా ఆచరించిన మహనీయుడు. గాంధీజీతో పరిచయమైన తరువాత అతనితో పాటు కొద్ది రోజులు సేవాగ్రామ్ ఆశ్రమంలో గడిపి గాంధీజీ శిష్యుడిగా మారి, ఆయన సిద్ధాంతాలను పూర్తిగా వంట పట్టించు కున్నాడు. కుష్టురోగులకు భయపడక వారి సంక్షేమానికి అయన చేస్తున్న కృషికి బాబాఆమ్టేకు గాంధీజీ "అభయసాధక్" అనే బిరుదు ఇచ్చాడు. ఆ తరువాత బాబా ఆమ్టే సిద్ధాంతాలపై కూడా గాంధీజీ ప్రభావం చాలా పడింది. శేషజీవితం అణగారిన వర్గాల కొరకే గడపడమే కాకుండా, వస్త్రధారణలో ఖద్దరు బట్టలనే ధరించడం ఇత్యాది విషయా లలో ఆ ఇద్దరిలో సామ్య ముంది. అంతేకాదు ఆశ్రమాల్లో గడుపుతూ పూర్తి శాకాహార భోజనం చేస్తూ జీవనం గడిపినాడు. గాంధీజీ వలెనే స్వయంసమృద్ధి గ్రామాలు ఉండాలని ఆకాంక్షించాడు. గాంధీజీ బ్రిటీష్ వారిపై అహింసా పోరాటం జరిపినట్లే బాబా ఆమ్టే కూడా నర్మదా బచావో ఉద్యమంలో కూడా ప్రభుత్వ నిర్ణయానికి విరుద్ధంగా అహింసాయుత పోరాటం కొనసాగించాడు.తుదిశ్వాస వదిలే వరకు తాను నమ్మిన సిద్ధాంతాలకే పాటు పడి, తన ఆశయమే లక్ష్యంగా కృషిసల్పి, 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమం ఆనంద్వన్లో బాబా ఆమ్టే 94 సంవత్సరాల వయస్సులో కన్నుమూశాడు. అనేక దశాబ్దాల పాటు దీనజన ప్రజల కోసం కృషిసల్పిన బాబా ఆమ్టేకు అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఎన్నో లభించాయి. అవార్డులతో పాటు లభించిన నగదును సాంఘిక కార్యకలాపాల కోసమే వినియోగించాడు. 1971లో భారత ప్రభుత్వపు పద్మశ్రీ అవార్డు, 1974లో మహారాష్ట్ర ప్రభుత్వపు దళిత్ మిత్రా అవార్డు ,1978 లో రాష్ట్రీయ భూషణ్ అవార్డు, 1979 లో జమన్లాల్ బజాజ్ అవార్డు, 1983లో అమెరికాకు చెందిన డామియెన్ డట్టన్ అవార్డు (కుష్టువ్యాధి పీడితుల కోసం కృషిసల్పిన వారికిచ్చే ప్రపంచంలో అత్యున్నత అవార్డు), 1985లో రామన్ మెగ్సేసే అవార్డు, 1985లో మధ్య ప్రదేశ్ ప్రభుత్వపు ఇందిరా గాంధీ స్మారక అవార్డు ,1986లో భారత ప్రభుత్వపు పద్మ విభూషణ్ అవార్డు, 1986 లో రాజారాంమోహన్ రాయ్ అవార్డు, 1988లో ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల అవార్డు,1988లో జి.డి.బిర్లా అంతర్జాతీయ అవార్డు, 1988లో ఫిక్కి అవార్డు, 1989లో అంతర్జాతీయ జిరాఫీ అవార్డు, 1990లో టెంపుల్టన్ అవార్డు, 1991లో రైట్ లివ్లీ హుడ్ అవార్డ్ (ఈ అవార్డు ప్రత్యమ్నాయ నోబెల్ బహుమతిగా పేరుపొందింది), 1991లో ఆదివాసీ సేవక్ అవార్డు, 1992లో మహారాష్ట్ర ప్రభుతపు అంబేద్కర్ దళిత్ మిత్ర అవార్డు, 1997లో మహాత్మా గాంధీ చారిటేబుల్ ట్రస్ట్ అవార్డు, 1999లో గాంధీ శాంతి బహుమతి, 1999లో అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు, 2008లో భారత్వాసా అవార్డు లభించాయి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్**
**9440595494**

# ప్రతిజ్ఞా పాలనలో లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధం సింగ్

**డిసెంబర్ 26... ఉద్ధం సింగ్ జయంతి**

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమర వీరుడు ఉద్ధం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయట పడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చుకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపథ్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే.బెంగాల్ నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొద లైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు.రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి ర బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్ట బెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి.జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన.1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోటలో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు.అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూలను అక్రమంగా నిర్భందించడాన్ని వ్యతిరేకించడం ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైని కులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాల తోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. కాల్పుల కారణం వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది మహిళలు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు.పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 మైన జలియన్ భాగ్ లో చాలా శాంతియుతంగా వేల మంది సామాన్య పౌరులు సమావేశం పోలీసులతో చుట్టు ముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్.షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్రూర్ జిల్లా సునం అనే గ్రామం లో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించారు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసింగ్ కాపలా దారుగా జీవనం సాగించేవారు. ఉద్ధం సింగ్ తల్లి 1901లో తండ్రి 1లో చనిపోయారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రులు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరారు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉద్దం సింగ్ అనే పేరుని స్వీకరించారు. మెట్రిక్యు లేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడైన సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడంతో హత్యాకాండకు సూత్రధారి అయిన డైయరు, జెనరల్ మైకెల్ ఒడ్వాయర్ ను హత మార్చడానికి ప్రతీకారాన్ని తీర్చు కోవటానికి ప్రతిన బూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాలనుండి తుపాకులు తెస్తు పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని, పోలీసుల నిఘా నుండి తప్పించు కుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, జర్నలిస్ట్, కాలమిస్ట్**